క్లుప్తంగా

నారాయణస్వామి ఆదాయం రూ.1.39 లక్షలు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయానికి ఆదివారం రూ.1,39,776 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ జి.రమణా రెడ్డి సోమవారం తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.70,640, లడ్డుప్రసాదాల అమ్మకంద్వారా రూ.29,655, శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.34,481, ఇతర విరాళాల ద్వారా రూ.5వేలు వచ్చినట్లు ఈఓ పేర్కొన్నారు.

సీనియర్ ఓటరుకు సత్కారం



కొండపిలో ఓటరు వెంకటేశ్వర్లు దంపతులను సత్కరిస్తున్న ఎన్నికల సిబ్బంది

కొండపి(సింగరాయకొండ): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం కొండపి మండల కేంద్రంలోని 135వ పోలింగ్ బూత్ పరిధిలో 80 ఏళ్లు దాటిన ఓటరు ఎ.వెంకటేశ్వర్లు దంపతులను ఎన్నికల సిబ్బంది ఘనంగా సత్కరించారు. రెవెన్యూ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ కె.రాము, మహిళా పోలీస్ కె.వాసంతి, ఎస్.గోవిందాదాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

సింగరాయకొండ: మండలంలోని ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ఎన్.వంశీధర్ తెలిపారు. క్యాంపులో స్పెషలిస్టు డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని అనకర్లపూడి ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పి.అనూష తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

సమ్మెను జయప్రదం చేయాలి

కనిగిరి రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగ, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 4న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ అన్నారు. సోమవారం స్థానిక దర్శి చెంచయ్య భవన్‌లో తపాలా ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసీన్ మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, తపాల ఉద్యోగుల సంఘ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఎస్‌కే మీరావలి, పెన్నా రమణయ్య, ఎస్ తిరుపతిరెడ్డి, పీవీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

4న నాయకులు, గృహసారథుల సమావేశం

పామూరు: ఏపీ నీడ్స్ సీయం జగన్ కార్యక్రమ విజయవంతంపై ఈ నెల 4వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నాయకులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ హాజరవుతారన్నారు. ఇనిమెర్లలో అదేరోజు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గృహ సారధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అర్హులందరికీ పని కల్పించాలి

పీసీపల్లి: అర్హులందరికీ పని కల్పించాలని ఏపీఓ సుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని తలకొండపాడులో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023–24 సంవత్సరానికి గాను పనులు గుర్తించాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీఏలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

కనిగిరి రూరల్: కష్టపడి పనిచేసి, నీతి, నిజాయితీగా ఉన్నవారికి పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తోందని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ పెరుగు మురళీ కృష్ణను సోమవారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఘనంగా సన్మానించారు. డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి పూర్తిగా చేస్తానన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

పొన్నలూరు: మండలంలోని ముప్పాళ్ల ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులను స్థానిక పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఎస్సీ కాలనీలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై రాజారావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. నిందితుల నుంచి రూ.4980 స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

గాంధీ మార్గం అనుసరణీయం



వైఎస్సార్ భవన్‌లో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



మహాత్మగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట



టంగుటూరులో గాంధీజీకి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



గాంధీజీకి నివాళులర్పిస్తున్న పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు



బడేవారిపాలెంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ భారతి



హెచ్‌ఎంపాడులో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ లలిత



ఉలవపాడులో మహాత్మాగాంధీకి నివాళులు



గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిలకు నివాళి



సింగరాయకొండ రైల్వేస్టేషన్ రోడ్డులోని గాంధీ విగ్రహానికి వాసవీ వనితా క్లబ్ సభ్యుల నివాళి



మర్రిపూడిలో గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: మహాత్మా గాంధీ ఆలోచనలు, భావాలు, సిద్ధాంతాలు ఎందరికో స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఆయన చిత్రపటానికి, రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయ ప్రాంగణాల్లోని గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహోన్నతుడు జాతీపితా మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా, గ్రామస్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సీహెచ్ సాల్మన్, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, ఎస్‌కే రహీం, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుగురు మురళీ కృష్ణా, గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద విగ్రహానికి, ఐసీడీఎస్ ప్రాంగణంలో చిత్రపటానికి పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరి రెడ్డి, దద్దాల నారాయణ యాదవ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా కోశాధికారి మండాది కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కటికల వెంకటరత్నం, దద్దాల రాములు, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, సుధాకర్, నాగేంద్ర, ఫయాజ్, రమేష్, ఆంటోని, బాబు, వెంకట్రావ్, నాగయ్య, సోమిరెడ్డి, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ శివ రామకృష్ణారెడ్డి, ఎస్సైలు శివనాగరాజు, మాధవరావు, ఇన్‌చార్జి ఎస్సై చాంద్ బాషాలు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కోర్టు ఆవరణలో గాంధీ చిత్రపటానికి కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్‌చంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: యువత గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఉపాధి సిబ్బంది టీఏలు పాల్గొన్నారు.

వెలిగండ్ల: అహింసే ఆయుధంగా పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మాగాంధీ అని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. మండలంలోని పాపాయిపల్లిలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు.

సీఎస్‌పురం (పామూరు): జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో యువత నడవాలని కదిరి బాబూరావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలల డీన్స్ డాక్టర్ నున్నా త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్ అన్నారు. గాంధీజయంతి వేడుకలు కదిరి బాబూరావు ఉద్యాన, వ్యవసాయ కళాశాలల్లో డీన్స్, అధ్యాపకులు, విద్యార్థులు మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు.

పామూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు. మానవత సంస్థ, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

కందుకూరు: జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత సత్యం, అహింసా మార్గం నేటి యువతకు ఎంతో ఆదర్శనీయమన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి, మండల అధ్యక్షుడు గంగవరపు వెంకట్రావ్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మనోహర్, ఇతర అధికారులు మహాత్మగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. మహాత్ముని మార్గం అనుచరణీయమని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ పరిశుభ్రతకు కృషి చేయాలని కోరారు.

వలేటివారిపాలెం: గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని బడేవారిపాలెం సచివాలయంలో జెడ్పీటీసీ ఇంటూరి భారతి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పొనుగోటి మౌనిక , ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఉలవపాడు: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద గాంధీ జయంతి నిర్వహించారు. అహింసా మార్గం ద్వారా స్వాతంత్రం సాధించడంలో ఆయన చేసిన కృషి గురించి తెలియచేశారు. సంఘ నాయకులు పోకూరి శ్రీధర్, బాపనపల్లి సుబ్రమణ్యం, రాము, గుప్తా, హేమలత తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాలలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ ఎస్ఎస్.విజయపద్మ మాట్లాడుతూ దేశం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తు చేశారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.యేహోన్ పాల్గొన్నారు.

లింగసముద్రం: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుమణిశెట్టి కోటయ్య మందిరం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ టి.ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో శేషుబాబు గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించి మాట్లాడారు. తిమ్మారెడ్డిపాలెం సచివాలయంలో సర్పంచ్ కేశంరెడ్డి పద్మావతి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. జేసీఎస్ కన్వీనర్ వి.క్రిష్టారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ షఫి, సర్పంచ్ పులి పెదరాఘవులు, మాజీ సర్పంచ్ యు.నాగేశ్వరరావు, కేశంరెడ్డి క్రిష్టారెడ్డి, మైల కేశవరావు, పల్లాల రామ్మూర్తిరెడ్డి పాల్గొన్నారు.

గుడ్లూరు: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఘన నివాళి అర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పులి రమేష్, ఎంపీడీఓ రాజశేఖర్‌రావు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, గృహ నిర్మాణశాఖ ఏఈ వెంకటేశ్వర్లు, సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య నాయకులు గరటయ్య, సుధాకర్, చిన్న, మాల్యాద్రి నివాళులర్పించారు.

బాపూజీ ఆశయాలు కొనసాగించాలి

టంగుటూరు: బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. స్థానిక మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జయవరం, కందులూరు సర్పంచులు మల్లవరపు పేరమ్మ, ఈశ్వరమ్మ సోమవారం మహాత్మ గాంధీ 154వ జయంతి సందర్భంగా మహాత్మ గాంధీ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షుడు, జేసీఎస్ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పల్లెటూర్లు దేశానికే పట్టుగొమ్మలు

టంగుటూరు: పల్లెల అభివృద్ధి దేశానికే పట్టుగొమ్మలని, సీఎం జగనన్న ఏర్పాటు చేసిన పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ లబ్ధి చేకూరుతుందని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని అనంతవరం పంచాయతీలో మహాత్మ గాంధీ జయంతిని సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఏపీఓ సుభాషిణి, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, శారీమందిర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సింగరాయకొండ: ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలని ఎంపిడిఓ షేక్ జమీఉల్లా అన్నారు. మూలగుంటపాడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డితో కలిసి గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని గాంధీ విగ్రహం వాసవి క్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించి, అన్నదానం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై షేక్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి అంజలి ఘటించారు.

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షులు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ కే భాస్కర్, మాచేపల్లి నాగయ్య, బోద రమణారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, తూగుట్ల నర్సారెడ్డి, ఏవో నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, మండల ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



అనంతవరంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ, సర్పంచి శివరామరాజు



కనిగిరి: కోర్టులో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్జి భరత్‌చంద్ర



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీన్, అధ్యాపకులు, విద్యార్థులు



పామూరు వైఎస్సార్ భవన్‌లో నివాళులు



వెలిగండ్లలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సుకుమార్



సీఎస్‌పురంలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



మున్సిపల్ కార్యాలయంలో నివాళ్లర్పిస్తున్న కమిషనర్ మనోహర్



లింగసముద్రంలో గాంధీకి నివాళులర్పిస్తున్న నేతలు

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
● టీడీపీ పాలన అంతా దోచుకో.. దాచుకో.. పంచుకో..

కనిగిరి రూరల్: పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే మళ్ళీ సీఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవనలో సోమవారం ఎందుకు ఆంధ్రకు వైఎస్ జగన్ కావాలి అనేక కార్యక్రమంపై పార్టీ ప్రజా ప్రతినిధుల, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలోనూ నవరత్నాల పథకాలతో ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతుందని తెలిపారు.

టీడీపీ పాలన అంతా దోచుకో.. దాచుకో..

2014 అధికారంలోకి వచ్చిన చంద్రబాబు దోచుకో.. దాచుకో.. పంచుకో అన్న రీతిలో భారీగా దోపిడీ చేశారని ఎమ్మెల్యే బుర్రా ఘాటుగా విమర్శించారు. టీడీపీ పాలనలో అవినీతి ఏరులై పారిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. నేటి ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా పథకాలను అందచేస్తున్నట్లు చెప్పారు. అవినీతి కుంభ కోణంలో జైల్లో ఊచలు లెక్కపెడుతున్న చంద్రబాబు, టీడీపీ శ్రేణులు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ కనుమరుగు కావడం ఖాయమన్నారు.

సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేద్దాం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు నిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక అన్నలా, తమ్ముడిలా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అంద చేస్తూ ఎలా అండగా నిలుస్తున్నారనేది క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తృతంగా తెలియచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటిలో రూ లక్ష నుంచి రూ 20 లక్షల వరకు లబ్ధి జరుగుతుందని వివరించారు. అక్టోబర్ 11న సచివాలయాల్లో ప్రభుత్వ పథకాల లబ్ధిపై ప్రచారబోర్డులను ఏర్పాటు చేయాలని, అనంతరం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి జెండాను ఎగుర వేయాలన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, సాల్మన్ రాజు, వైద్యవిభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, వేల్పుల వెంకటేశ్వర్లు, శ్రీహరి రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, పులి శ్రీను, పండ్ల ఖాదర్, మాజీ ఎంపీటీసీలు ఎస్‌కే జిలాని, జానీ, సయ్యద్ నాయబ్ రసూల్, కౌన్సిలర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన



బోరు వేయిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ

పీసీపల్లి: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీ కాంతం, ఒకేరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెదయిర్లపాడు సచివాలయ పరిధిలో పాతూరు గ్రామపంచాయతీలో జెడ్పీ నిధులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏపీలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మైలా మాలకొండయ్య, సూరా మాల్యాద్రి, గుజ్జుల మాలకొండయ్య, లెక్కల రమణారెడ్డి, ఉండేల వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

10 మద్యం సీసాలు స్వాధీనం



మద్యాన్ని చూపుతున్న ఏఎస్సై మహబూబ్‌బాషా

సింగరాయకొండ: గాంధీ జయంతి రోజున అక్రమంగా మద్యం అమ్ముతున్న తానికొండ విజయలక్ష్మిని అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై షేక్ మహబూబ్ బాషా తెలిపారు. సోమవారం గస్తీ నిర్వహిస్తుండగా కలికవాయ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద విజయలక్ష్మి అనుమానాస్పదంగా కనిపించింది. ఆమెను తనిఖీ చేయగా 10 మద్యం సీసాలు దొరికాయన్నారు. ఆమెను కందుకూరు కోర్టులో హాజరుపరచినట్లు ఏఎస్సై తెలిపారు.

పేదలు బాగుండాలంటే మళ్లీ జగనే రావాలి

● వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: పేదలు ప్రజలు బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సచివాలయ కన్వీనర్లు, ముఖ్యనాయకులకు జగనన్న ఆరోగ్య సురక్ష, వై ఏపీ నీడ్స్ జగన్‌పై వర్క్‌షాప్‌ను వరికూటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఆరు నెలల్లో క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగిరేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనతరం పార్టీ శ్రేణులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఇకపై టీడీపీ నేతల అవినీతిని ఎండగడుతూ.. వైఎస్సార్ సీపీ పరిపాలనలో జగనన్న చేసిన మంచిని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సచివాలయ కన్వీనర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జరుగుమల్లి: పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు సూచించారు. స్వచ్ఛత హీ సేవలో భాగంగా మండలంలోని పచ్చవ గ్రామంలో చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చర్యలు చేపట్టారన్నారు. అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందిస్తున్నట్లు వివరించారు. అనంతరం గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, సర్పంచ్ కొండాబత్తిన కృష్ణయ్య, తాటికొండ బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: పరిసరాలను శుభ్రంగా ఉంచడంతోపాటు మొక్కలు నాటి పరిరక్షించాలని వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం బింగినపల్లి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ జెట్టి విజయలక్ష్మితో కలిసి గ్రామ సచివాలయ నూతన భవనం వద్ద మొక్క నాటారు. సింగరాయకొండలో ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.